


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 మార్చి2024




# పిఠాపురం నుంచే శ్రీ పవన్ కల్యాణ్ ప్రచారానికి శ్రీకారం



* పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్త ప్రచారానికి రాకపోకలు

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు చేపట్టే ఎన్నికల ప్రచారానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి పార్టీ ముఖ్యులతో ఈ అంశంపై చర్చించారు. శ్రీ పవన్ కల్యాణ్ గారు పోటీ చేయనున్న పిఠాపురం నుంచే ప్రచారానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకున్నారు. శక్తిపీఠం కొలువైన క్షేత్రం... శ్రీపాద శ్రీవల్లభుడు జన్మించిన పవిత్ర భూమి అయిన పిఠాపురం నుంచి ప్రచారం మొదలుపెట్టడం శుభప్రదమని పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. పురూహూతిక దేవికి పూజలు నిర్వహించి వారాహి వాహనం నుంచి ప్రచారం మొదలుపెడతారు. ఆ నియోజక వర్గంలోనే మూడు రోజులపాటు ఉంటారు. నియోజక వర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులతో భేటీలు నిర్వహిస్తారు. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా సాగించే ఎన్నికల ప్రచారానికి రాకపోకలు సాగించబోతున్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు పార్టీ కేంద్ర కార్యాలయ వర్గాలకు ఆదేశాలిచ్చారు.



అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పార్టీ ప్రెసిడెంట్ టూర్ మేనేజ్మెంట్ టీం కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులతో శ్రీ పవన్ కల్యాణ్ గారు సమావేశమయ్యారు. పిఠాపురం నుంచి మొదలుపెట్టనున్న ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. తాను పోటీ చేస్తున్న స్థానం కావడంతో వైసీపీ ఎన్నో పన్నాగాలు పన్నుతోందని... ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి... ఇందుకోసం సాగిస్తున్న ఈ సమరంలో కచ్చితంగా విజయం మనదే అని చెప్పారు. పిఠాపురం నుంచే జనసేన శంఖం పూరిస్తుందని... ఈ విజయ నాదం రాష్ట్రం నాలుగు వైపులా వినిపించాలన్నారు. ఎన్నికల నియమనిబంధనలు పాటించడంపైనా టూర్ మేనేజ్మెంట్ సభ్యులు పూర్తి అవగాహనతో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బి.మహేందర్ రెడ్డి, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు చిరునామాగా మార్చేశారు

* విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడటం ఆందోళనకరం



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం చివరకు మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చేసిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఎక్కడ గంజాయి పట్టుబడ్డా మూలాలు మన రాష్ట్రంలోనే ఉండటం సిగ్గు అనిపించేది. ఈ అప్రదిష్టను మోస్తున్న తరుణంలో విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ దొరికాయి అనే వార్త ఆందోళన కలిగిస్తుంది. భారీ ఎత్తున మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకోవడం వెనక ఎవరు ఉన్నారో వెంటనే వెలికి తీయాలి. గుజరాత్ రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినప్పుడు కూడా మూలాలు విజయవాడలోని ఆషి ట్రేడర్స్ పేరు మీద తేలాయి. ఆ సంస్థ వెనక ఉన్న పెద్దలు గురించి కూడా లోతుగా విచారించాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ సర్కార్ డ్రగ్స్ కి రాజధానిగా మార్చింది అని గౌరవ ప్రధాన మంత్రి గారి సమక్షంలోనే బొప్పూడి బహిరంగ సభలో కొద్ది రోజుల కిందటే చెప్పాను. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, గంజాయి ఎంతగా ఉన్నాయో, సరఫరా ఏ స్థాయిలో ఉన్నాయో అందరూ అర్థం చేసుకోవాలి. కేంద్ర నిఘా సంస్థలు డ్రగ్స్ రాకెట్ ను ఛేధించేందుకు చేపట్టిన ఆపరేషన్ గరుడను మరింత లోతుగా చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయాలని జనసేనాని కోరారు.

## నిస్వార్ధ సేవకుడికి చేరుతున్న ప్రజాబలం




శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడులో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొర్రా అప్పారావు పాల్గొనడం జరిగింది. స్థానిక గ్రామ పెద్దలతో సంభాషించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న బొర్రా. అలాగే గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా సమస్యలను తెలుసుకోవడానికి మా దగ్గరకే వచ్చి మాతోటి మాట్లాడి మా సలహాలను గౌరవించి మా తోటి కలివిడిగా మాట్లాడుతున్న మొదట వ్యక్తి మీరేనని మీతో కలిసి ప్రయాణం చేయటానికి మేమందరం సంసిద్ధంగా ఉన్నామని మీరు తీసుకుపోయే ఏ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, బత్తుల కేశవ, కిష్టపాటి రవి, మైదుకూరు గంగ ప్రసాద్, పాలపర్తి కోటేశ్వరరావు, కిష్టపాటి సుబ్బారెడ్డి, కిష్టపాటి బ్రహ్మారెడ్డి, పిచ్చాల పున్నారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యనమాల బాబు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు హుస్సేన్, రాజు, ఆర్ అండ్ బి రావు, నాగరాజు, సుభాని, శ్రీకాంత్ రెడ్డి, సాగర్, బాషా, వై.రవి తదితర గ్రామ పెద్దలు ఉన్నారు.

## బొలిశెట్టి శ్రీనివాస్ గెలిస్తే వలవల బాజ్జి గెలిచినట్టే: పల్లెపోరులో ఎన్డీఏ కూటమి సభ్యులు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం మండలం, పెద్దతాడేపల్లి గ్రామంలో రెండవ రోజు పల్లెపోరులో పాల్గొన్న జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాజ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మరియు నియోజకవర్గ జనసేన మరియు తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 మార్చి2024



ADITYA HOSPITALS
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI
MBBS, MD, DNB, FCD
PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI
MBBS, DGO, DNB
GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072


# దూసుకు పోతున్న పంతం నానాజీ



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, కరప మండలం, గొడ్డెటి పాలెం శెట్టిబలిజ పేటలో స్థానిక జనసేన-టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ టీడీపీ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ మాజీ శాసనభ్యులు శ్రీమతి & శ్రీ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ మే 13 వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటు ముద్రను గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అదేవిధంగా గ్రామంలోని ప్రజాసమస్యలు తెలుసుకుంటూ, ప్రచారం నిర్వహించారు. రాబోయే జనసేన-టీడీపీ-బిజేపి ఉమ్మడి ప్రభుత్వంలో మౌళిక వసతులు కల్పిస్తామని, మా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని, యువతకి ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తామని, మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, దేవు వెంకన్న, గంజా రాంబాబు, నక్క రాజబాబు, వాసంశెట్టి సూర్యనారాయణ, వాసంశెట్టి ఉమా, వాసంశెట్టి సురేష్, వాసంశెట్టి విష్ణు, బీజేపీ, జనసేన నాయకులు, స్థానిక జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన గాదె



శతఘ్ని న్యూస్: మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం, మించాలపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాదు, పసుపులేటి హనుమంతరావు, సింగంశెట్టి మధు, దాసరి చెన్నయ్య రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వెళుతుండగా దారి మధ్యలో కాపు కాసి జంగమేశ్వర పాడుకు చెందిన ఊరి బండి మన్నయ్య, ఏగయ్య మరియు 20 మంది వైసీపీ గుండాలు జనసేన వాహనం మరియు నాయకులపై దాడిచేసి గాయపరచడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి రానున్న రోజుల్లో వైసిపి గుండాలకు తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి పులి హరి, నియోజకవర్గ సమన్వయకర్త భూసా రామాంజనేయులు, అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, మండలాధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, గంధం మల్లయ్య, గుండెబోయిన సాంబశివరావు కేసనపల్లి కృష్ణబాబు, జనసైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి మునిసిపల్ కమీషనరును మర్యాదపూర్వకంగా కలిసిన అరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతి మునిసిపల్ కమీషనర్ మరియు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ ని కలిసిన తిరుపతి జనసేన-టీడీపీ-బీజేపీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు మరియు జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నిస్వార్థ అభిమానానికి నిదర్శనం గుంతకల్ పట్టణ వీర మహిళ ఈరమ్మ: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పై తన అంతులేని అభిమానాన్ని చాటుతూ గుంతకల్ పట్టణ వీర మహిళ శ్రీమతి ఈరమ్మ జనసేనాని టాటూ తన చేతి మీద ముద్రించుకుంది. ఈ విషయాన్ని గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠకి చూపిస్తూ తన ఆనందాన్ని పంచుకుంది. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ వీరమహిళ ఈరమ్మకు కళ్యాణ్ పై గుండెల్లో గూడు కట్టుకున్న తన అభిమానాన్ని చేతిపై శాశ్వతంగా పచ్చబొట్టు వేసుకోవడాన్ని చూస్తుంటే గర్వంగా ఉందని, రాష్ట్రంలోనే కాదు దేశంలోనే నిస్వార్థమైన, నిజాయితీ నాయకుడు కళ్యాణ్ అని ప్రపంచంలో ఏ నాయకుడు చేయని పని సుమారు 3000 వేల ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు అండగా ఉంటూ ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ అలా 30 కోట్లు దానం చేసిన అభినవ కర్ణుడు కళ్యాణ్, అంతేకాకుండా ఎంతోమంది, యువతి యువకులను సామాజిక బాధ్యతతో రాజకీయాల పట్ల ఆకర్షితులను చేసిన ఏకైక వ్యక్తి జనసేనాని అని, అందువల్లే ఆయనకు అభిమానులు ఉండరు, అందరూ భక్తులే ఉంటారు అనడానికి 100% నిదర్శనం గుంతకల్ వీర మహిళ ఈరమ్మ అని కొనియాడారు.

## అధిష్టానాలు పునరాలోచించాలి: డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: పాడేరు జనసేనపార్టీ కార్యలయంలో ముఖ్యనాయకులతో అరకు పార్లమెంట్ మరియు పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాడేరులో ఉన్నటువంటి రాజకీయపరిస్థితులు నియోజకవర్గ ప్రజలను కూటమి కార్యకర్తలను విపరీతమైన గందరగోళానికి గురిచేస్తోందని, కూటమి అధిష్ఠానాలు ఒక నిర్ణయనికొచ్చి వాస్తవిక పరిస్థితులు సమీక్షించి సరైన అభ్యర్థి ఎంపిక చేయాలని, లేదంటే వైసీపీకి అనుకూలంగా మారే అవకాశాలున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గాలవలె సర్వేలకు అనువైన నియోజకవర్గం కాదని కూటమి పార్టీల ఆశావహులు ఇచ్చేటటువంటి రిపోర్ట్ ఆధారంగా అభ్యర్థి ఎంపిక చేయరాదని, గిరిజన ప్రజలు, కార్యకర్తల మనోభావాలు గుర్తించి నిర్ణయం తీసుకోవాలన్నారు. అలాగే జనసేనపార్టీకి టికెట్ కేటాయిస్తే కచ్చితంగా వైసీపీ పార్టీకి సరైన ప్రత్యర్థి అవుతుందని యువతలో వైసీపీపై తిరుగుబాటు స్వరం బలంగా ఉందని కూటమి సహాయంతో భారీ మెజారిటీతో గెలిచే అవకాశముందని అన్నారు. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఒకసారి పాడేరు నియోజకవర్గంపై ఒక ఆలోచన చేయాలని కార్యకర్తలు, గిరిజన ప్రజలు కోరుతున్నారన్నారు. పొత్తుధర్మం పాటిస్తామని అంటూనే బలహీనమైన అభ్యర్థి ఎన్నుకుంటే అది కూటమికి తప్పకుండా నష్టమే జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రూరల్ జిల్లా ఉపధ్యక్షురాలు కిట్లంగి పద్మ, అధికార ప్రతినిధి బోనుకుల దివ్యలత, ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారామ్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కొయ్యూరు మండల అధ్యక్షులు గూడెపు లక్ష్మణ్ రావు, గౌరవ అధ్యక్షులు తెరవాడ వెంకటరమణ, రాజుబాబు తదితర ముఖ్య నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.




## ధర్మవరం జనసేనకి కేటాయిస్తే తప్పక విజయం సాధిస్తాం: చిలకం



శతఘ్ని న్యూస్: ధర్మవరం, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ ధర్మవరం సీటు జనసేన పార్టీకి కేటాయించాలని ఒకవేళ ధర్మవరంలో బిజెపి, టిడిపికి సీటు కేటాయిస్తే వర్గ విభేదాలతో గొడవలు చేసుకుంటారని దాన్ని వైసీపీ ఆసరాగా తీసుకొని గెలిచే అవకాశాలు ఉన్నాయని ఇటీవల చంద్రబాబు నాయుడు పెనుగొండకి వచ్చిన రోజు ధర్మవరంలో బిజెపి-టిడిపి వర్గాలు గొడవలు చేసుకుని ధర్మవరంలో వాహనాలు ధ్వంసం చేసుకుని రెండు వర్గాలు 307 కేసులు పెట్టుకున్నారని ధర్మవరం సీటు బిజెపికి లేదా టిడిపికి కేటాయిస్తే ఈ రెండు ఫ్యాక్షన్ వర్గాల మధ్య ధర్మవరం మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా ఫ్యాక్షన్ తో నాశనం అవుతుందని అలగే ధర్మవరంలో అందరూ ఆహ్వానించే పార్టీ జనసేన పార్టీ అని ధర్మవరంలో 5 సంవత్సరాలు వైసీపీతో పోరాటం చేసిన పార్టీ కూడా జనసేన పార్టీనే అని వీటన్నిటిని పరిగణలోకి తీసుకుని ధర్మవరంలో జనసేన పార్టీకే సీటు కేటాయించాలని జనసేన్ అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, పురందేశ్వరిలను కోరుతున్నానని తెలియజేస్తూ సీటు ఇస్తే ధర్మవరంలో జనసేన పార్టీ తప్పక విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 మార్చి2024

## బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు బొమ్మిడి నాయకర్ నాయకత్వం నచ్చి నరసాపురం నియోజకవర్గం పేరుపాలెం సౌత్ గ్రామ పంచాయితీ అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పాలపర్తి వెంకటేశ్వరరావు, కత్తిమండ నాగేశ్వరరావు, నల్లి రమేష్, నల్లి రాజు, నల్లి వెంకటరావు, పిడకల చిన్న, నల్లి శ్రీను, నలగంగుల కాశీరావు, నలగంగుల శ్రీను, పాలపర్తి రవి, పాలపర్తి శ్రీను, నల్లి పాల్, నల్లి పాని, పాలపర్తి రాజేష్, నలగంగుల పెద్దిరాజు, కొల్లాబత్తుల చిట్టిబాబు, నలగంగుల ఏడుకొండలు, పిడకల నాగపండు, పిడకల ఏసు, పిడకల జాన్, నల్లి విక్కి, నల్లి నాగపండు, కొల్లాబత్తుల అన్వేష్, కత్తిమండ రాణి, కత్తిమండ అన్వేషమ్మ, కొల్లాబత్తుల మరియమ్మ, పిడకాల సరోజినీ, పిడకాల బేబీ, పాలపర్తి పార్వతి, నల్లి కొండ, నలగంగుల లక్ష్మీకాంతం, నలగంగుల పుష్ప, నలగంగుల సుధ, బూసి మేరీ, పిడకాల కమలమ్మ మరియు వారి అనుచరులు దాదాపుగా 250 మంది వర్దనపు ప్రసాద్ ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి విజయానికి కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, బందెల రవీంద్ర, వనమాలి శ్రీను, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కుసుమ కిరణ్, గూడపాటి శ్రీకాంత్, నల్లి నాగరాజు, కప్పల నిఖిల్, నల్లి బుల్లిరాజు, వర్దనపు పండు, పాకెర్ల కిరణ్, బళ్ల బాబులు, ఓసూరి రాంబాబు, బళ్ల సూరిబాబు, తోట వెంకటేష్, గుణ్ణం నరేష్, పాలపర్తి కోటేశ్వరరావు, యర్రంశెట్టి మధు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పొత్తులో భాగంగా మిత్ర ధర్మాన్ని పాటిద్దాం



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ తరపున ఒక ముఖ్యమైన విషయాన్ని మిత్రపక్షాలను మర్యాదపూర్వకంగా కోరడం జరుగుతుంది. ఎందుకంటే 2024 ఎన్నికల సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గాన్ని అదేవిధంగా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంను పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడం జరిగింది. దాదాపుగా అవనిగడ్డ నియోజకవర్గంలో 2014 నుండి ఇప్పటివరకు జనసేన పార్టీ ప్రధాన సమస్యల పైన పోరాటం చేసి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది.2019 సాధారణ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థికి 28 వేల పైన ఓట్లు వచ్చినటువంటి విషయం అందరికీ తెలిసిందే. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, భారతీయ జనతా పార్టీ సంయుక్తంగా ఆలోచన చేసి ఈ రాక్షస ప్రభుత్వాన్ని దించటం కోసం పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించడం జరిగింది. మా మిత్రపక్షాలైన తెలుగుదేశం పార్టీ పెద్దలకు, భారతీయ జనతా పార్టీ పెద్దలకు ఒక్కటే విన్నపం. అందరం కలిసి సోదర భావంతో ముందుకు వెళ్లి మన అవినిగడ్డ నియోజకవర్గంలో అధినాయకులు ఏ వర్గానికి చెందిన వ్యక్తినైనా అభ్యర్థిగా ప్రకటిస్తే పొత్తుల ధర్మంగా మనందరం కలిసి ఆ అభ్యర్థిని గెలిపించుకుందాం. ఎందుకంటే గత పది రోజులుగా నియోజకవర్గంలో అనేక రకాలైన పుకార్లు షికారు చేస్తున్నాయి.ముఖ్యంగా అవనిగడ్డ నియోజకవర్గం జనసేనకు కేటాయిస్తే ఓడిపోతుంది అనీ ప్రచారం చేయటం చాలా బాధాకరం. మేము ఇప్పటివరకు మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పైన, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పైన, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ పైన ఉన్న గౌరవంతో ఇప్పటివరకు మేము ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేసి ఉండలేదు. ముందుగా ఈ మీడియా సమావేశం ద్వారా జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీ అధినాయకత్వానికి జనసేన పార్టీ తరపున హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీకి కేటాయించినందుకు. ఈ మీడియా సమావేశం ద్వారా తెలుగుదేశం పెద్దలకు గాని, భారతీయ జనతా పార్టీ పెద్దలకు గాని వినయపూర్వకమైన అభ్యర్ధన ఒక్కటే, జనసేనకు కేటాయించిన సీటును జనసేన పార్టీకి వదిలిపెట్టి మిగిలిన రెండు పార్టీలు పెద్దలు ముందుండి జనసేన పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కోరుకుంటున్నాము. ఎందుకంటే అవినిగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలి అంటే మనందరం కూడా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిన విషయం మన అందరికీ తెలిసిందే.ఏళ్ల తరబడి ప్రధాన సమస్యలన్నీ పెండింగ్లో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఉదాహరణకి ఎదురు మొండి బ్రిడ్జి విషయంలో గానీ, సుయోజ్ గేట్లు బాగు చేయించే విషయంలో కానీ, రక్షణ కర గట్లు బాగు చేయించుకునే విషయంలో కానీ, సాగునీరు, త్రాగునీరు, విద్యా, వైద్యం మొదలైన ప్రధాన విషయాల్లో మన పొత్తు పార్టీలన్నీ కలిసికట్టుగా పోరాటం చేసి వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా మనకు ఉన్నది. కాబట్టి మనలో మనకి చిన్న చిన్న సమస్యలు ఉన్న సర్దుబాటు చేసుకుని పెద్ద మనసుతో జనసేన పార్టీకి అండగా నిలబడి పొత్తు ధర్మంలో భాగంగా అధినాయకులు సూచించిన అభ్యర్థిని గెలిపించుకుందాం. దయచేసి పొత్తులో భాగంగా మనందరం చేయి చేయి కలుపుదాం వైసిపిని ఓడిద్దాంమని అన్నారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి లంకే యుగంధర్, జనసేన పార్టీ జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు,, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ షరీఫ్, పిట్టలలంక సర్పంచ్ వెంకటేశ్వరరావు, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు చెన్నగిరి సత్యనారాయణ, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, కోడూరు మండలాధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రే గంగయ్య, పుషడుపు రత్న గోపాల్, ఎస్.విమల కృష్ణ మరియు ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత కుమార్ మరియు వార్డు నెంబరు సాయి భార్గవ్,అవినిగడ్డ మండల కార్యవర్గ ఉపాధ్యక్షులు తుంగల నరేష్, అవనిగడ్డ టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు ఆలమల్ల చందు బాబు, టౌన్ కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బుచ్చింపేటలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర



శతఘ్ని న్యూస్: రాజానగరం, జనసేన-తెలుగుదేశం-బిజెపి బలపరచిన ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ తరపున వారి కుటుంబ సభ్యులు బుచ్చింపేట గ్రామంలో గురువారం జనం కోసం జనసేన మహాపాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తీన్మార్ డప్పులతో, పూల వర్షం కురిపిస్తూ ఆడపడుచులు హారతులు పడుతూ అఖండ స్వాగతం పలికడం జరిగింది. రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ కోరుకొండ మండలం, బుచ్చింపేట గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీలు బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ వీరమహిళా కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి తోట ప్రత్యూషాదేవి, వందనాంబిక అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## జానకి కోదండ రామాలయం పునః విగ్రహ శిఖర ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం మండలం, తోట్లపాలెం గ్రామంలో జానకి కోదండ రామాలయం పునః విగ్రహ శిఖర ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నగరపంచాయతీ అధ్యక్షులు కడలి కొండ, ముమ్మిడివరం మండల అధ్యక్షులు దూడల స్వామి, పితాని రాజు, గేదెల స్వరూప్, పెన్నాడ శివ, వంగా సీతారాం, విత్తనాల రవితేజ, తోలేటి గోపి, విత్తనాల శివ,ప్రకాష్, కట్టా రాధాకృష్ణ, కొప్పిశెట్టి వెంకటరమణ, కొప్పిశెట్టి బ్రదర్స్, గుత్తుల శంకర్, నూకల బ్రహ్మానందం, మెండా రమేష్, పిల్లా రంగా మొదలగువారు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 మార్చి2024





## మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం..!



శతఘ్ని న్యూస్: మంగళగిరి, రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే దేశంలోనే నెం.1గా అమరావతిని తీర్చిదిద్దుతానని యువనేత నారాలోకేష్ పేర్కొన్నారు. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని లక్ష్యంతో చంద్రబాబు అమరావతిని అభివృద్ధి చేస్తే ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కేసులు వేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణంలోని పీఈపీఎల్ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ లో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా అక్కడ నివాసితులను కలుసుకున్నారు. నారా లోకేష్ తో పాటు గుంటూరు పార్లమెంట్ టీడీపీ నాయకులు డా.పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో కట్టుబట్టలతో ఇక్కడకు వచ్చాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని నినాదంతో ఆనాడు అమరావతిని అందరి ఆమోదంతో రాజధానిగా ఏర్పాటుచేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణకు పెద్దపీట వేశాం. రాష్ట్రప్రజలు ఒక్క ఛాన్స్ మాయలో జగన్ కు ఓటువేశారు. వైసీపీ వచ్చిన తర్వాత అమరావతిని విధ్వంసం చేశారు. ఇక్కడ పనులు ఆగిపోవడానికి ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డే కారణం. కేసులు వేసి రాజధాని ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఒక్క పరిశ్రమ రాలేదు. ఉపాధి కోసం మన ప్రాంత యువత హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి నెలకొంది. ప్రజాప్రభుత్వం వచ్చాక అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తాం. మన ప్రాంతంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

### బ్లాక్ డెవలప్మెంట్ మోడల్ తో అభివృద్ధి!

2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు నేను మంగళగిరికి వచ్చా. 5,350 ఓట్ల తేడాతో ఓడిపోయాను. అప్పటి నుంచి కసి, పట్టుదలతో నియోజకవర్గంలోనే ఉండి పనిచేస్తున్నా. ప్రతిపక్షంలో ఉన్నా సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యా. ప్రతిపక్షంలోనే ఇక్కడకు రెండు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. నన్ను, పెమ్మసాని చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి. డబుల్ ఇంజన్ లా పనిచేసి మంగళగిరి రూపురేఖలు మారుస్తాం. బ్లాక్ డెవలప్మెంట్ విధానంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పార్క్ లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తాం. ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మంగళగిరి మీదుగా వెళ్లే బస్సులు, రైళ్లు ఇక్కడ ఆగేవిధంగా చర్యలు తీసుకుంటాం. మంగళగిరిని గోల్డ్ క్లస్టర్ గా మారుస్తాం.

### బిడ్డల భవిష్యత్తుకు బాబును గెలిపించాలి: పెమ్మసాని

గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈసారి అధికారమార్పిడి కేవలం రాజకీయంగా అధికార మార్పిడికి సంబంధించినది కాదు.. ఐదు కోట్ల ప్రజల భవిష్యత్ కు సంబంధించినది. అమరావతిని కాపాడుకోవడానికి, చదుకున్న బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలి. ఇవాళ హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందంటే అందుకు కారణం చంద్రబాబునాయుడు విజనే కారణం. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి కూడా అభివృద్ధి చెంది ఉండేది. రాష్ట్రానికి మధ్యలో ఉంది, నీటి వనరులు ఉన్నాయని ఆనాడు అమరావతిని రాజధానిగా చేశారు. వైసీపీ వచ్చిన తర్వాత అంతా నాశనం చేశారు. డబ్బు, పదవుల కోసం నేను రాజకీయాల్లోకి రాలేదు. గుంటూరు ప్రజలకు సేవ చేసేందుకే వచ్చా. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాం. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించి లోకేష్ ను, నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

### మంగళగిరిలో ఒకతరం భవిష్యత్ దెబ్బతింది: చిల్లపల్లి

మంగళగిరి జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వైసీపీ విధ్వంసక విధానాలతో మంగళగిరిలో ఒకతరం భవిష్యత్ దెబ్బతింది. పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాయి. సంపద సృష్టించే వారిని తరిమికొట్టారు. విచ్ఛిన్న శక్తులకు అడ్డుకట్టపడాలంటే లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించాలి. మంగళగిరి రైల్వే స్టేషన్, బస్టాండ్ లో అన్ని ట్రైన్లు, బస్సులు ఆగేవిధంగా చూడాలి. లోకేష్ వినూత్న రీతిలో రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా పీఈపీఎల్ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. విజయవాడ-గుంటూరుని హైదరాబాద్-సికింద్రాబాద్ మాదిరి జంటనగరాలుగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి కారణంగా ఏం కోల్పోయామో గ్రహించాం. 2024లో లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. మంగళగిరి రైల్వే స్టేషన్ లో వివిధ రైళ్లకు స్టాప్ లేదని, బస్టాండులో కూడా రాత్రి 8తర్వాత బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## రాజోలు జనసేన జెండా ఎగరాలి: డాక్టర్ రాపాక రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: రాజోలు, రాష్ట్రంలో జనసేనపార్టీ ఉన్నంతకాలం జనసేనపార్టీలోనేకొనసాగుతానని, పదవులతో ప్రమేయ లేకుండా ఒక జనసైనికుడిగా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తా అని, మీ అందరి సహకారంతో పార్టీలో సేవకార్యక్రమాలు చేస్తూ, పార్టీని గాజు గ్లాస్ సింబల్ ని ప్రజల మధ్యకు తీసుకువెళ్ళడానికి మీరు ఇచ్చిన సపోర్ట్ మరువలేనిదని, రాజోలు నియోజకవర్గంలో జనసేన-టిడిపి-బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ ని గెలిపించి, పార్టీ అధ్యక్షులు పవన కళ్యాణ్ కి బహుమతిగా ఇస్తామని డాక్టర్ రమేష్ బాబు తెలియజేశారు. తమ ద్వారా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా తెలిసిన వెంటనే అండగా ఉంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ నాయకులు, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గం, గ్రామశాఖ కార్యవర్గం, క్రియా వాలంటీర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవ వరప్రసాద్ కి ఘనస్వాగతానికి సన్నాహాలు

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులు తీసుకుని మొదటిసారి రాజోలు నియోజకవర్గం విచ్చేయుచున్న జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ కి స్వాగతం పలకడం కోసం శనివారం సఖినేటిపల్లి రేవు నుండి జగ్గన్నపేట వరకూ జరిగే భారీ బైక్ ర్యాలీలో జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొనాలని గొంది గ్రామ నాయకులను కలిసి విజయవంతం చేయాలని కోరిన జనసేన నాయకులు మరీ ముఖ్యంగా యువకులు సైలెన్సర్లు తీయకుండా గ్రామాల్లో నాయకులు చూసుకోవాలని తెలియజేయడం జరిగింది.

